## వైఎస్ భాస్కర్ రెడ్డికి మధ్యంతర బెయిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్‌రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరైంది. నవంబర్ 30వ తేదీ వరకు ఆయనకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సిబిఐ కోర్టు బుధవారం మంజూరు చేసింది. డిసెంబర్ 1న ఉదయం 10.30 గంటలకు చంచల్‌గూడ జైలుకు వెళ్లాలని ఆదేశించింది. అలాగే కోర్టులో భాస్కర్‌రెడ్డి తన పాస్‌పోర్టును సరెండర్ చేయడంతోపాటు తన చిరునామా వివరాలను కోర్టు, సిబిఐకి ఇవ్వాలని స్పష్టం చేసింది. చికిత్సకు వెళ్లాల్సి వస్తే ఆ వివరాలను సిబిఐకి తెలపాలని షరతుల్లో పేర్కొంది. కుటుంబ సభ్యులను తప్ప మిగతా ఎవరినీ కలవొద్దని తెలిపింది. సెప్టెంబర్ 20 నుంచి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఎస్కార్ట్ బెయిల్‌పై ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ బెయిల్‌ను మధ్యంతర బెయిల్‌గా మారుస్తూ సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఇసుక కేసుపై విచారణ వాయిదా

- చంద్రబాబుపై చర్యలు తీసుకోబోం
- హైకోర్టుకు సిఐడి హామీ

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి అధికారంలో ఉండగా ఉచిత ఇసుక విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వచ్చిందంటూ సిఐడి నమోదు చేసిన కేసులో నిందితుడుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తొందరపాటు చర్యలు తీసుకోబోమని హైకోర్టుకు సిఐడి తెలియజేసింది. ఇసుక విధానంపై సిఐడి నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు విచారణ చేపట్టారు. పిటిషనరు స్కిల్ స్కాం కేసులో అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ పొందారని, ఆ బెయిల్ గడువు అయ్యే వరకు ఇసుక కేసులో ఆయనపై చర్యలు తీసుకోబోమని సిఐడి తరపు న్యాయవాది శివకల్పనారెడ్డి హామీ ఇచ్చారు. ఇసుక కేసులో కౌంటర్ దాఖలుకు గడువు కావాలని కోరారు. అందుకు అనుమతినిచ్చిన హైకోర్టు తదుపరి విచారణ ఈ నెల 20కు వాయిదా వేసింది. టిడిపి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వచ్చిందంటూ గనులశాఖ డైరెక్టరు, ఎపి మైనింగ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఎండి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబుపై ఎపి సిఐడి కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు కోరారు.

# విశాఖ పోర్టు ఆదాయానికి అదానీ గండి

- 'గ్యారెంటీ కార్గో'పై దొంగ దెబ్బ!
- తమిళనాడు విద్యుత్ బోర్డు నుంచి గంగవరానికి మళ్లింపు
- -ఏడాదిలో రూ.70 కోట్లు చిల్లు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రజల సంపదను కొల్లగొట్టే, ప్రభుత్వ రంగ సంస్థల ఆదాయాన్ని దెబ్బకొట్టే దిశగా అదానీ గ్రూపు కేంద్రంలోని బిజెపితో అడ్డగోలు లాబీయింగ్‌కు పాల్పడుతోంది. గతంలో విశాఖ ఓడరేవులో బెర్తు తీసుకుని సంవత్సరాల తరబడి దాన్ని ఖాళీగా ఉంచేసి కార్గో వ్యాపారం చేయకుండా పోర్టు ఆదాయానికి రూ.వందల కోట్లు నష్టం తెచ్చిన ఈ గ్రూపును వైజాగ్ పోర్టు అధికారులు టెండర్లకు అనర్హునిగా ప్రకటించిన విషయం విదితమే. అదానీ గ్రూపు విశాఖ పోర్టుకు ఇతర రాష్ట్రాలతోగల 'గ్యారెంటీ కార్గో'ను దెబ్బతీసే చర్యలకు దిగింది. 40 ఏళ్లుగా విశాఖ పోర్టుకు తమిళనాడు విద్యుత్ బోర్డు నుంచి వెళ్తోన్న థర్మల్ కోల్ కార్గోను కేంద్రంతో అడ్డగోలు లాబీయింగ్ జరిపిఆర్డర్ మళ్లించి తన సొంత పోర్టు గంగవరానికి చేర్చుకున్నాడు. దీంతో, 2.5 మిలియన్ టన్నుల థర్మల్ కోల్ గంగవరం పోర్టుకు మళ్లిపోయింది. అదానీ ఇంకా పోర్టులో అడుగుపెట్టలేదనుకుని ఏమరుపాటుగా ఉన్న వైజాగ్ పోర్టు అధికారులకు ఇదొక రకంగా దొంగ దెబ్బే. ఇప్పటికి పోర్టు అధికారులు తేరుకుని హుటాహుటిన చెన్నయ్ బయల్దేరి తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉన్నతాధికారుల వద్ద గోడు వెళ్లబోసుకున్నారు. గతంలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఏటా ఆరు మిలియన్ టన్నుల కోల్ ఆస్ట్రేలియా నుంచి వైజాగ్ పోర్టుకు వచ్చేది. దాన్నీ అదానీ గంగవరం పోర్టు తన్నుకుపోయిన విషయం తెలిసిందే.

**అదానీ వెనక ప్రధాని!**

సుమారు 40 సంవత్సరాల నుంచి విశాఖ పోర్టును తమిళనాడు విద్యుత్ బోర్డు వ్యాపార భాగస్వామిగా చేసుకుని 'గ్యారెంటీ కార్గో'కు సహకారం అందిస్తోంది. ఒడిశా రాష్ట్రంలోని ఐబి వ్యాలీ నుంచి విశాఖకు రైలు మార్గంలో ఏటా 2.5 మిలియన్ టన్నుల థర్మల్ కార్గో వస్తోంది. దీన్ని కోల్ ఫీల్డు వారు తమిళనాడుకు సేల్ చేస్తారు. రైలు ర్యాకులలో ఇది అన్‌లోడు అవ్వడం ఆనవాయితీ. ఆ తర్వాత విశాఖ పోర్టు ద్వారా చెన్నయ్, ట్యుటికోరన్‌కు ఈ థర్మల్ కోల్ వెళ్తుంది. ఎన్నారులో అన్‌లోడింగ్ చేస్తారు. రైలు మార్గంలో వచ్చే ఈ సరుకును విశాఖ పోర్టు సిబ్బంది అన్‌లోడింగ్ చేసి పోర్టు స్టాక్ యార్డుల్లో ఉంచి షిప్పుల్లోకి తరలించినందుకు ఆదాయం లభించేది. ఇది విశాఖ పోర్టుకు వచ్చే గ్యారెంటీ కార్గో. తద్వారా ఏటా రూ.70 కోట్లు ఆదాయం లభించేది. 2022-2023 సంవత్సరంలో తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి ఈ ఆర్డర్ విశాఖ పోర్టుకు రాలేదు. పోర్టు అధికారులు ఆరా తీయగా అదానీ అడ్డంపడి గంగవరం పోర్టుకు మళ్లించుకున్న విషయం తెలుసుకున్నారు.

**ఉన్నతాధికారులేమంటున్నారంటే!**

మూడు రోజుల క్రితమే పోర్టు ట్రాఫిక్ డిపార్టుమెంట్, పోర్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి కార్యాలయ సిబ్బంది చెన్నయ్‌కు వెళ్లి పరిస్థితిపై ఆరా తీశారు. థర్మల్ కోల్ సరుకు రవాణాకు విశాఖ పోర్టు రూ.190 వసూలు చేస్తుండగా, గంగవరం పోర్టు అంతకన్నా తక్కువకే చేస్తోందని విద్యుత్ బోర్డు అధికారులు చెప్పన్నారు.

## హాస్టళ్లలో వసతుల కొరతపై కదలిక

- గోడి పాఠశాలకు రూ.84 లక్షలు కేటాయింపు
- వెంటనే పనులు చేపట్టాలని హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జి అల్లవరం మండలం, గోడి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలురు పాఠశాల/జూనియర్ కాలేజీలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.84 లక్షలు మంజూరు చేసిందని హైకోర్టుకు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సి సుమన్ తెలిపారు. పిటిషనరు తరపున సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ వాదిస్తూ.. కోర్టు కల్పించుకున్నాకే ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. ఇదే పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్ ఉన్నాయన్నారు. గోడి పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ న్యాయవాది పి బాబ్జి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై నివేదిక సమర్పించాలని గతంలో రాజమండ్రి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జికి హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వివరాలను డిస్ట్రిక్ట్ జడ్జి అందజేశారు. పాఠశాలలో మొత్తం 400 మంది విద్యార్థులకు రెండే టాయిలెట్స్ ఉన్నాయని, నేలపైనే విద్యార్థులు నిద్రపోతున్నారని, పరుపులు, మంచాలు లేవని నివేదికలో పేర్కొన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, గోడీ రెసిడెన్షియల్ పాఠశాల కోసం కేటాయించిన రూ.84 లక్షలు సద్వినియోగం చేసేందుకు పనుల పర్యవేక్షించాలని ఇద్దరు ఇంజినీర్లను ఆదేశించింది. పనుల నాణ్యతపై నివేదిక కూడా తెప్పించుకుంటామని తెలిపింది. పనుల ప్రమాణాలకు ఇద్దరు ఇంజినీర్లు బాధ్యత వహించాలంది. పనుల తీరు తెన్నులపై స్టేటస్ రిపోర్టు సమర్పించాలని సాంఘిక సంక్షేమశాఖను ఆదేశించింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందనరావుతో కూడిన ధర్మాసనం ప్రకటించింది.

ఎమ్మెల్యేను అరెస్టు చేస్తున్న పోలీసులు

## మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల అరెస్టు

- గ్రావెల్ తవ్వకాల పరిశీలనను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - మండపేట(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ)

గ్రావెల్ తవ్వకాల పరిశీలనకు వెళ్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథూర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకూ వారిని పోలీస్‌స్టేషన్‌లోనే నిర్భంధించారు. మండపేట మండలం కేశవరం గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామనే నెపంతో చదునుపేర ఎర్ర గ్రావెల్, మట్టిని అక్రమంగా తరలించుకుపోతున్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వయంగా తవ్వకాల వద్దకు పరిశీలనకు బుధవారం ఉదయం ఆయన ఇంటి నుంచి హరీష్ మాథూర్‌తో కలిసి బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని గృహనిర్భంధం చేసేందుకు ప్రయత్నించారు. టిడిపి, నాయకులు అడ్డుకోవడంతో కొద్దిపాటి ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యేతో పాటూ మాథూర్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే నిర్భంధించి, అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అరెస్టును తీవ్రంగా ఖండించారు. పోలీసు యంత్రాంగం ప్రభుత్వానికి తొత్తుగా మారిందన్నారు. అక్రమాలను నిలదీస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులను అడ్డంపెట్టుకుని వైసిపి ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయిస్తోందని, అక్రమ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

## ధాన్యం రవాణా వాహనాలకు జిపిఎస్ బిగించే నిర్ణయాన్ని ఉపసంహరించాలి

- ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ధాన్యం రవాణా చేసే వాహనాలకు జిపిఎస్ అమర్చాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రం తూచ తప్పకుండా అమలు చేయడానికి రాష్ట్రం సిద్ధమైందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, ఎం హరిబాబు కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. రైతులు ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించే పరిస్థితి రాష్ట్రంలో లేదని, కానీ రూ.2,950 పెట్టి యంత్రాన్ని అమర్చుకోవాలనడం సరికాదని అన్నారు. అలాగే ఎద్దలబండికి కూడా జిపిఎస్ యంత్రాన్ని పెట్టాలంటున్నారని ఆగ్రహించారు. రైతులు యంత్రాన్ని కొనుక్కుని పెట్టుకోవాలని, లేనిపక్షంలో అధికారులే బిగించి రైతు నుండి మొత్తాన్ని రాబట్టాలని ఆదేశించడం వేధించడమేనని అన్నారు. సొంత ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించుకున్నా భారం పడే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. జిపిఎస్ యంత్రం పెట్టిన భారాన్ని వాహన యజమానులు రైతుల మీదే వేస్తారని, ఈ నేపథ్యంలో జిపిఎస్ యంత్రం పెట్టాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

## 10న శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు శ్రీవారి దర్శనానికి సంబంధించి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, శ్రీవాణి దర్శన టికెట్లు, గదుల కోటాను నవంబరు 10న టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఉదయం 10 గంటలకు, రూ.20 వేల శ్రీవాణి దర్శన టికెట్లను మధ్యాహ్నం 3 గంటలకు, గదుల కోటాను సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని టిటిడి పేర్కొంది.

## విద్యాభివృద్ధికి కృషి

- ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్ర శిక్ష ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. సమగ్ర శిక్ష 7వ కార్యవర్గ సమావేశం ప్రవీణ్ ప్రకాష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమగ్ర శిక్ష కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ద్వారా అత్యుత్తమ కార్యక్రమాలు అమలు చేసే రాష్ట్రాలుగా ఎపితోపాటు హర్యానా, ఉత్తరప్రదేశ్ నిలిచాయని చెప్పారు. ప్రఖ్యాత కార్యక్రమాల నివేదికలను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశం ఈ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించడం గర్వకారణమని తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో ఇండియా టుడే ఆధ్వర్యాన తిరుపతిలో జరిగే సభల్లో సమగ్ర శిక్ష తరపున చేపడుతున్న విద్యాసంస్కరణలను వివరించేందుకు అవకాశం దక్కిందని సమగ్ర శిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల కోసమే సచివాలయ వ్యవస్థ

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దొంగ ఓట్ల కోసమే సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటుచేసినట్లు కనిపిస్తోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. ఈ వ్యవస్థ ఎన్నికల ప్రక్రియలో వేలుపెట్టి ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం రివాజుగా మారిందని ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనాను సచివాలయంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగు చోట్ల దొంగ ఓట్లు కల్పించారని, ప్రభుత్వ పెద్దలు, మంత్రులుగా ఉన్నవారికి కూడా ఉన్నాయని వివరించారు. కేవలం దొంగ ఓట్లతోనే వచ్చే ఎన్నికల్లో గెలవాలని జగన్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన తప్పులను జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తున్నా.. స్పందించకపోవడంతో రాష్ట్ర ఎన్నికల కమిషనరును కలుస్తున్నామని వివరించారు. పైస్థాయి నుంచి వచ్చే ఆదేశాలను జిల్లా కలెక్టర్లు బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే వాటిని పరిష్కరించడం లేదని తెలిపారు. మరలా కొత్తగా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 ఇతర వివరాలు అడగడం సరికాదన్నారు. దొంగ ఓట్ల నమోదు, అర్హుల ఓట్లు తొలగింపు, ఓటర్ల జాబితాలో తప్పులు చేస్తున్న కిందిస్థాయి అధికారులు, వారికి సహకరిస్తున్న కలెక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని చెప్పారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 12 వేల దొంగ ఓట్లు చేర్చారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. అచ్చెన్నాయుడుతోపాటు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంఎ షరీఫ్, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, అధికార ప్రతినిధి మాణిక్యరావు తదితరులు ఉన్నారు.

## సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెడితే చర్యలు తప్పవు

- సిఐడి చీఫ్ ఎన్ సంజయ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా సోషల్ మీడియాతో అసభ్యంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐడి చీఫ్ ఎన్ సంజయ్ తెలిపారు. బుధవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపై నిఘాను పెట్టామని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపైన వారి కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టే వారి ఆస్తులను అటాచ్ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని.. నిందితుల ఆస్తులు కూడా అటాచ్ చేసే దిశగా చర్యలు వుంటాయని తెలిపారు. ప్రతిపక్ష నేతలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపైనా కూడా చర్యలు ఉంటాయని అన్నారు. న్యాయ వ్యవస్థను కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. విదేశాల నుంచి పెట్టే పోస్టుల విషయంలో ఆయా దేశాల ఎంబసీలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. 202 సోషల్ మీడియా అకౌంట్స్‌ను మానిటరింగ్ చేస్తున్నామని వెల్లడించారు. 2 నెలల్లో కొత్తగా 31 కొత్త సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని అన్నారు. అసభ్య పోస్టులను షేర్, లైక్ చేస్తున్న వారిపై 2,972 సైబర్ బుల్లయింగ్ షీట్స్ ఓపెన్ చేసినట్లు తెలిపారు.


Paper Publication
(Substituted Service)
FORM NO.14
[ See Regulation 33 (2) ]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street,
Daba Gardens, Visakhapatnam - 530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No.48 of 2021 in OA No.955 of 2017
Bank of Baroda (e-Dena Bank), Governorpeta Branch, Vijayawada, Krishna District
Versus
M/s Suresh Enterprises & Others

To
(CD 1) M/s. Suresh Enterprises, rep by its proprietor Sri Maddineni Suresh, D.No.3-28-18/167, 5th lane, Rajendra Nagar, Guntur-522006
(CD 2) Sri Maddineni Suresh, S/o. M.Rama Rao, D.No.3-28-18/167, 5th lane, Rajendra Nagar, Guntur-522006
(CD 3) Sri Maddineni Sudhakar, S/o. M.Rama Rao, Flat No.1, Chalapathhi Paradise, 2nd Line, Venkataramana Colony, Guntur-522006

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM in OA/955/2017 an amount of Rs.1,14,09,646/- along with pendentellite and future interest @ 11.00 % p.a. with Monthly rests minus Rs.1,03,31,000/- (realized by way of sale of property through e-auction which is conducted on 07-02-2019; Part satisfaction memo was also filed on 10-02-2020) w.e.f. 24-10-2017 till realization and costs has become due against you (Jointly and severally / Fully / Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 25/11/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay : -
   (a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 07/08/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer



ICICI Home Finance | కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి-కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

[రూల్ 8(6)కు నిబంధన చూడుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/దార్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా అవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వబడమైనది. సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

| (క్ర. సం) | రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/పట్టుబద్ద వారసుల పేర్లు/ లోను ఖాతా సం. | ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, | మొత్తం బకాయిలు | రిజర్వ్ ధర / బయానా మొత్తం | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (G) |
| 1. | లక్కెపోగు బుజ్జి (రుణగ్రహీత), లక్కెపోగు రాజు (సహ రుణగ్రహీత) లోను ఖాతా సం.: LHGTR00001395671 & LHGTR00001400444 | గుంటూరు, నరసరావుపేట ఉపజిల్లా పరిధి, ములకలూరు గ్రామం యొక్క డో.నం.531లో రెసిడెన్షియల్ ఇల్లు | Rs. 28,85,278/- October 31, 2023 | Rs. 29,97,750/- / Rs. 2,99,780/- | December 04, 2023 11:00 AM 03:00 PM | December 19, 2023 02:00 PM 03:00 PM |

మా వేలం ఎజెన్సీ గ్లోబటెక్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 18 డిసెంబర్, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వబడినది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 18 డిసెంబర్, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్ యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 లేదా 18 డిసెంబర్, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్ బ్యాంక్ నుండి గుంటూరు వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పార్ట్‌నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరణాత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 09 నవంబర్, 2023
ప్రదేశం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



IKF FINANCE | ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: #40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంకు ఇ మెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474633.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) మరియు 8(6)కు నియమలను చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. సాధారణ